
# హైదరాబాద్ వార్త



## దేశానికే ఆదర్శంగా కంటివెలుగు

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



కంటి పరీక్ష జరిపించుకుంటున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యాయప్రయాసాలకోర్చి చేపడుతున్న కంటి వెలుగు కార్యాక్రమాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం బౌద్ధనగర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌వీ ఆస్పత్రిలో కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యాక్రమం ఈ సంవత్సరం జూన్ 30 వరకు కొనసాగనుందని తెలిపారు. ఎంపిక చేసిన బృందాలు ఇంటింటికి తిరగి ఆయా కేంద్రాల సమాచారం అందిస్తున్నాయని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 15 మందికి జైలుశిక్ష

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 15 మందికి వ్యక్తులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ నాంపల్లి న్యాయస్థానం తీర్పునిచ్చింది. మరో 10 మందికి జరిమానా విధిస్తూ నాంపల్లి 4వ ఎంఎం కోర్టు న్యాయమూర్తి తుది తీర్పును వెలువరిచినట్లు స్థానిక ట్రాఫిక్ సిఐ ధరావత్ నానూనాయక్ పేర్కొన్నారు. మొత్తం 15 మందిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు. ప్రవీణ్, రాజా నవీన్, హాషం అన్సారీ అనే వ్యక్తులకు మూడు రోజుల జైలుశిక్ష, రూ.2100 జరిమానా, పళని స్వామికి 4రోజుల జైలుశిక్ష రూ.3300 జరిమానా, ఎం.యాదయ్య అనే వ్యక్తికి ఏడు రోజుల జైలుశిక్ష రూ.3300 జరిమానా, డేవిడ్, మహ్మద్ ఆసిఫ్‌కు ఏనిమిది రోజుల జైలుశిక్ష ఒక్కొక్కరికి రూ.2100 జరిమానా, మధు, వెంకటేశ్ అనే వ్యక్తులకు 10 రోజుల జైలుశిక్ష ఒక్కొక్కరికి రూ.3300 జరిమానా, బి.వి.సాయినవతేజ, శ్రీనుల కు పన్నెండు రోజుల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.3300 జరిమానా విధించినట్లు సిఐ వివరించారు.

## రోడ్డు విస్తరణ కోసం భవనాల కూల్చివేత



కూకట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త: రోడ్డు విస్తరణ కోసం కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సోమవారం భవనాల్ని కూల్చివేశారు. భవన యజమానులతో చర్చించి నష్టపరిహారం అందచేసిన అనంతరం బోయిన్‌పల్లిలోని ప్రియదర్శిని హోటల్ నుంచి దుబాయి గేట్ ప్రాంతంలో భవనాల్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆర్షాద్, శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో చైన్‌మెన్ మచ్చేందర్ పర్యవేక్షణలో కూల్చివేత పర వ్యం కొనసాగింది. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యల నివారణ కోసం రోడ్డు విస్తరణలో భాగంగా భవన యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించిన అనంతరమే కూల్చివేతల కార్య క్రమాకి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.

## రైల్వేలో ఉద్యోగాల ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన రైల్వే ఉద్యోగుల సంఘం నేతపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం జోనల్ మాజీ న్యాయ సలహాదారు శ్రీరామ్‌జ్ఞానేశ్వర్ రైల్వే శాఖను కోరారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నేత ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి అనేక మంది నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగల వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేశారని, ఉద్యోగాలు ఇప్పించలేక డబ్బులు తిరిగి చెల్లిస్తానని చెప్పి చెక్కులు ఇచ్చారని ఆ చెక్కులు చెల్లకపోవడంతో న్యాయస్థానాల్లో కేసులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని ఆయన గుర్తు చేశారు.

# సబ్సిడీ సొమ్ము పడట్లేదు

**వంటగ్యాస్‌కు నగదు బదిలీ పథకం చుక్కలు చూపిస్తుంది. ఎల్పీజీ సిలిండర్ డోర్ డెలివరీ జరిగి పక్షం రోజులు గడిచినా నగదు బదిలీకింద సబ్సిడీ సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వంట గ్యాస్‌కు నగదు బదిలీ పథకం పేదల పాలిట శాపంగా తయారైంది. డీబీటి పథకం కింద అమలు ప్రారంభంలో కొన్ని అవాంతరాలు ఎదురైనా ఆతర్వాత సక్రమంగానే బ్యాంక్ ఖాతాలో సబ్సీడీ సొమ్ము జమ అవుతూ వచ్చింది. తాజాగా కొన్ని మాసాలుగా తిరిగి పాత పరిస్థితి పునరావృతం అవుతోంది.**

- **గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు**
- **బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అంతంతమాత్రమే**
- **డిస్ట్రిబ్యూటర్ల నుంచి సరైన స్పందన కరువు**
- **ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు**



హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: వంటగ్యాస్‌కు నగదు బదిలీ పథకం చుక్కలు చూపిస్తుంది. ఎల్పీజీ సిలిండర్ డోర్ డెలివరీ జరిగి పక్షం రోజులు గడిచినా నగదు బదిలీకింద సబ్సిడీ సొమ్ము బా ్యంక్ ఖాతాల్లో జమ కావడం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వంట గ్యాస్‌కు నగదు బదిలీ పథకం పేదల పాలిట శాపంగా తయారైంది. డీబీటి పథకం కింద అమలు ప్రారంభంలో కొన్ని అవాంతరాలు ఎదురైనా ఆతర్వాత సక్రమంగానే బ్యాంక్ ఖాతాలో సబ్సీడీ సొమ్ము జమ అవుతూ వచ్చింది. తాజాగా కొన్ని మాసాలుగా తిరిగి పాత పరిస్థితి పునరావృతం అవుతోంది. సబ్సిడీ సొమ్ము 25రోజులు దాటినా జమకాని పరిస్థితి నెలకొంది. కొందరికి అసలు సబ్సీడీ జమనే నిలిచిపోయింది. సంబంధిత లబ్దిదారులు డిస్ట్రిబ్యూటర్లను సంప్రదిస్తే స్పందన లభించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వినియోగదారులకు వంటగ్యాస్ సిలిండర్ సబ్సిడీ పై డోర్ డెలివరీ జరుగుతున్న సమయంలో పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఆతర్వాత సబ్సిడీ సిలిండర్ ధర మినహాయించి మిగిలిన సొమ్ము నగదు బదిలీకింద వినియోగదారుడికి బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. ఇదీ కేవలం ఏడాదికి 12సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తోంది. ఆతర్వాత సిలిండర్లపై సబ్సిడీ వర్తించదు. బ్యాంక్‌లో సైతం నగదు జమకాదు. ఇదిలా ఉండగా సబ్సిడీ సిలిండర్‌కు పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేయడం పేదలకు ఆర్థిక భారంగా తయారైంది. ఆతర్వాత సబ్సిడీ ధరపోనూ మిగిలిన నగదు తిరిగి బ్యాంక్ ఖాతాలో జమ అయినా ముందు చెల్లింపు కష్టతరంగా తయారైంది. తాజాగా ఆడబ్బు కూడా జమకాకపోవడంతో వినియోగదారులకు మరింత ఆర్థిక ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 28.21లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం 125ఏజెన్సీలద్వారా ప్రతిరోజూ డిమాండ్‌ను బట్టి అయిల్ కంపెనీల నుంచి డిస్ట్రిబ్యూటర్లకు సరఫరా అవుతుంది. అక్కడి నుంచి బుకింగ్ ద్వారా వినియోగదారులకు డోర్ డెలివరీ జరుగుతుంది. ప్రధానంగా ఐఓసీకి సంబంధించిన 11.94లక్షలు, బిపిసీఎల్‌కు సంబంధించిన 4.96లక్షలు, హెచ్‌పీసీఎల్‌కు సంబంధిచిన 11.31లక్షల కనెక్షన్లు ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

**ఇబ్బందులు ఎందుకంటే.** సబ్సిడీ మొత్తాన్ని లబ్దిదారులకు జమ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున నేషనల్ పేమెంట్ అథారిటీ ఉంది. కొద్దికాలం క్రితం అన్నిబ్యాంక్ ఖాతాలకు నంబర్ తప్పనిసరి చేయడంతో వినియోగదారులంతా ఆధార్ అనుసంధానం చేసుకున్నారు. ఆఖాతాల వివరాలన్నీ నేషనల్ పేమెంట్ అథారిటీకి చేరాయి. గ్యాస్ రాయితీ సొమ్ము జమ విధానం ఆధార్ నంబర్ ఆధారంగా ఆటోమెటిక్‌గా జరగుతూ ఉంటుంది. ఒకవేళ వినియోగదారుకు ఒకటికి మించి ఖాతాలుంటే ఏదోఒక ఖాతాలో ఈమొత్తాన్ని జమచేసేస్తుంది. అయితే ఇలా సబ్సిడీ మ అవుతున్న వాటిలో చాలా ఖాతాలు వినియోగంలో లేకపోవడంతో సమస్య తలెత్తుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు జీరో అకౌంట్లు తీసుకున్నారు. అవి కేంద్రం వివిధ పథకాల కింద సబ్సిడీ మొత్తం జమ చేయడానికే ఉపయోపడుతున్నాయి.అలాగే కొంత మంది రైతు రుణాలు తదితరాల కోసం రెండు మూడు అకౌంట్లు తీసుకుంటున్నారు. ఇలాంటి ఖాతాలు వినియోగంలో ఉండటం లేదు. గ్యాస్ సబ్సిడీ ఇలాంటి వినియోగంలేని ఖాతాల్లో పడుతుండటంతో సొమ్ము తీసుకోవడానికి వీలు పడటం లేదు. అందులో సొమ్ము పడిందన్న సమాచారం కూడా గ్యాస్‌డీలర్ల దగ్గరకు నాలుగైదు సార్లు వెళ్లిన తర్వాతనే తెలుస్తుంది. దీంతో వినియోగదారులకు సబ్సిడీ సొమ్ముపై గందరగోళం నెలకొంది.

## రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోంది

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్**



లంగర్‌హౌస్ డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో టిడిపి నాయకులు

మెహిదీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త : తెలంగాణ సంప దను దోచుకుంటూ కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యాక్రమంలో భాగంగా సోమవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ ఆధ్వర్యంలో పలు బస్తీలు, కాలనీ లలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి గతంలో టిడిపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్‌సింగ్, రాకేష్‌గౌడ్, సురేష్, నర్సింగ్‌రావు, ఖైరుద్దీన్, చంద్రకాంత్, చంద్రశేఖర్‌గౌడ్, దేవేందర్, అన్వర్, శ్రీను, శివరాజ్, మధుకర్, ఉమేష్, సంతోష్, కునాల్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుంది : మంత్రి తలసాని



ఆదయ్య నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో కార్పోరేటర్లు

అడ్డగుట్ట, మార్చి 20 ప్రభాతవార్త: నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమలు, సిని మాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమ వారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో కనీ, వినీ, ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను లక్ష్మీబాల్ రెడ్డి, కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు ఆకులరూప హరిక్రిష్ణ, అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి, నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులు, ఆకుల హరిక్రిష్ణ, లక్ష్మిపతి, అత్తేల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, గణేష్ దేవాలయం చైర్మన్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినికిడిలోపం ఉన్న విద్యార్థులకు టాబ్స్ పంపిణీ



ట్యాబ్‌లు అందజేసిన అనంతరం హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: వినికిడిలోపం ఉన్న విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా ఉన్న కంటెంట్‌తో కూడిన 50ట్యాబ్‌లను పెన్నం ఫౌండేషన్ - నెక్సల్ మెటాలు పంపిణీ చేశారు. సోమవారం హరితప్లాజాలో నిర్వహించిన ఈకార్యక్రమానికి రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా స్త్రీ,శిశు సంక్షేమశాఖ కమిషనర్ భారతిహోళికేరి గౌరవ అథిధులుగా హాజరై విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వికాలంగుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. అలాగే పెన్నం ఫౌండేషన్ విద్య, వైద్యం, ప్యూర్ పీపుల్స్‌కు అండగా నిలవడం అభినందనీయమన్నారు. కాగా విద్యార్థులకు అదజేసి ట్యాబ్‌లో 10వతరగతి విద్యార్థులకోసం ఆన్‌లైన్ లెర్నింగ్ మెటీరియల్స్, స్టేట్‌బోర్డు,సెంట్రల్ బోర్డు ఫర్ సెకండరీ ఎడ్యూకేషన్ నిర్ధేశించిన పాఠ్యాంశాలతో కూడిన మెటిరియల్‌ను ఇసైన్ మెటా యాప్ ద్వారా విద్యార్థులకు అందజేస్తున్నారు. ఈకార్యక్రమంలో పెన్నాం ఫౌండేషన్ వ్యవస్థాకుడు సోలునస్‌ఇంక్, మెటా సిటిఓ హేమంత్, వికలాంగులు, సీనియర్ సిటిజన్ల, ట్రాన్సజెండర్ల సాధికారత శాఖ డైరెక్టర్ బి.శైలజ, తెలంగాణ ప్రభుత్వ వికలాంగుల హక్కుల చట్టం అమలు కమిటీ ఎం.శ్రీనివాసులు, నితిన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీక్‌తో నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయల భృతి కల్పించాలి

**బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు**



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జరిగిన దీక్షా శిబిరం నుద్దేశించి మాట్లాడుతున్న బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు

హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త : టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో కెటిఆర్‌ను బర్తరఫ్ చేసేవరకు బిజెపి ఉద్యమం ఆగదని బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు అన్నారు. సోమవారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో బిజెపి చేపట్టిన దీక్షా శిబిరం నుద్దేశించి ఆయన మాట్లాడారు. పేపర్ లీక్‌తో నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల భృతి, పేపర్ లీక్ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ వల్ల 30 లక్షల మంది నిరుద్యోగుల బతుకులు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. "కొలువు వస్తుందని ఆశపడి, ప్రైవేటు ఉద్యోగాలను వదులుకొని కొందరు. చేస్తున్న పనులను మానుకుని ఇంకొందరు.. మరెందరో నిరుద్యోగులు నిద్రాహారాలు మాని ప్రిపేర్ అయ్యారు.కోచింగ్‌కు వెళ్లి రోజుల తరబడి కుటుంబానికి దూరంగా ఉండి చదువుకున్నారు. ఇప్పుడు చేయని తప్పుకు శిక్ష అనుభవించారు. ఇన్నాళ్లు పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైందంటూ నిరుద్యోగులు అరిగోస పడుతున్నారు" అని డాక్టర్ గౌతంరావు అన్నారు.టిఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షళన చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ సర్కార్‌కు తగిన గుణపాటం తప్పదని అన్నారు. ఈ దీక్షా శిబిరంలో నల్లకుంట కార్పొరేటర్ ఎన్.అమృత,బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మా, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు వనం రమేష్,బి.వెంకటరెడ్డి, అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ ఎం.శ్యామ్‌రాజ్, ప్రధాన కార్యదర్శులు పాత కోటి మహేష్, సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రం లీకేజీపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**ఆల్ ఇండియా నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్**



దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు

ధర్నాచౌక్, మార్చి 20, ప్రభాతవార్త: ప్రశ్నా పత్రం లీకేజి వ్యవహారంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆల్ ఇండియా నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్ డిమాండన చేశారు. సోమవారం కాంగ్రెస్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అక్రమాలు, దాడులు మితిమీరి పోయాయని ధ్వజమెత్తారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకెజిపై సిబీఐ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, దీని వెనుక ఎవరున్నప్పటికీ వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, స్థానిక నాయకులు అభిషేక్, జంగా శ్రీనివాస్‌యాదవ్, లింగం, కిషోర్ గౌడ్, చారి, పాశం అనిల్‌కుమార్, రమేష్, సమీర్, మేడి సురేష్, వెంకట్ పాల్గొన్నారు.

## ఐపిఎల్ క్రీడలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు : సిపి డిఎస్ చౌహాన్



ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తదితరులు

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో త్వరలో ప్రారంభం కానున్న ఐపిఎల్ క్రికెట్ పోటీల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ సిపి డి.ఎస్.చౌహాన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్‌రైజర్స్ టీమ్ ప్రతినిధులు, హెచ్‌సిఏ, బిసిసిఐ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్‌ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటిపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టిక్కెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా సన్‌రైజర్స్ బృందానికి సూచించారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. ఈ సమావేశంలో రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డిసిపి అభిషేక్ మొహంతి, మల్కాజిగిరి డిసిపి డి.జానకి, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్, ఓఎస్‌డి మహేష్, ఎసిపి నరేష్‌రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఉప్పల్ సిఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సిఐ పార్ధసారధి, మక్బూల్‌జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, మల్కాజగిరి పార్లమెంట్ పరిశీలకులు తిరునగరి జ్యోత్స్న విచ్చేసి ఇంటింటికి తిరగి తెదేపా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే పేద ప్రజల సంస్యలు తీరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, చిరుమా మిళ్ళ ఉమా, సుబ్బారావు, సిరివరపు మధు, అన్నే సుబ్బ రామశా స్త్రీ, కిషోర్ కేతినేని, రామకృష్ణ, రామకృష్ణ మైనేని, రమాదేవి, కాకర్ల గోపికృష్ణ, నాని, ఆనంద్, సాయి నాగార్జున, అజయ్, హేమంత్‌గౌడ్, మణికంఠ, అవినాష్, కార్తిక్, అంకమరావు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తెలిపారు. గుడిమల్కాపూర్ డివిజన్ సత్యనారాయణ నగర్ కాలనీ అధ్యక్షులు ఎస్.విజయ్‌కుమార్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు కెఎంజి నుంచి 83 పిల్లర్ నెంబర్ వరకు సీసీ రోడ్డును వేయాలని కోరారు.

## రంజాన్ మాసం సందర్బంగా పాతబస్తీలో గట్టి బందోబస్తు

**చార్మినార్ సిఐ గురునాయుడు**



చార్మినార్, మార్చి 20 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్బంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురు నాయుడు తెలిపారు. చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సిఐ గురునాయుడు విలేకర్లతో మాట్లాడుతూ చార్మినార్ నుంచి మదీనా వరకున్న మార్కెట్లతో ఇరత ప్రాంతా లలో ఉన్న మార్కెట్లలో రంజాన్ మాసంలో ప్రతీ రోజు వేలాది మంది ప్రజలు పలు రకాల వస్తువులు ఖరీదు చేయటానికి వస్తుం టారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నిధులు కేటాయింపు : ఎమ్మెల్యే మాధవరం



యూసుఫ్ నగర్‌లో హిందూ గ్రేవ్‌యార్డ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, మార్చి 20, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. సోమవారం యూసుఫ్‌నగర్‌లోని హిందూ శ్మశానవాటిక పనులను అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను పరిష్కరించేదిశగా ముందుకు వెళ్లటం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి పరుచుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆనంద్, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, మహిలా అధ్యక్షురాలు పార్వతమ్మ, దుర్గ, జాహేద్ షరీఫ్, జగన్, మాదవాచారి, యోగిరాజు స్వామి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ ఎమ్మెల్యే ప్రొటోకాల్ పాటించాలి

**ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

ధర్నాచౌక్, మార్చి 20, ప్రభాతవార్త: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రొటోకాల్ పాటించాలని, డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలను కార్పొరేటర్‌కు తెలియచేయకుండా ప్రారంభోత్సవాలు చేయటం సరికాదని ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ ఎం.సుప్రియానవీన్‌గౌడ్ హితవుపలికారు. సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే తన స్థాయి మరిచి కార్పొరేటర్‌తో పోటీ పడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్థానిక సమస్యలపై తాము జలమండలి అధికారుల చుట్టూ తిరిగి పనులు శాంక్షన్ చేయుస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం తమకు తెలియచేయకుండా వచ్చి, తానే శాంక్షన్ చేయించానంటూ ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాము రాజకీయాలకు అతీతంగా తమ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలనే లక్ష్యంతో కష్టపడి పనిచేస్తూ ఉంటే, అది సహించలేని ఎమ్మెల్యే మాత్రం అన్ని పనులను అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముషీరాబాద్ అసెంబ్లీ బీజేపీ కోకన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కార్పొరేటర్‌ను చూసి భయపడుతున్నారని, అందుకే గుట్టు చప్పుడు కాకుండా వచ్చి ప్రారంభోత్సవాలు చేసి పోతున్నారని ఆరోపించారు. స్థానిక బీజేపీ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో కంటి వెలుగు కేంద్రం



కంటి వెలుగు కేంద్రంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 20 ప్రభాతవార్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ ఇందిరమ్మకాలనీ ఫేజ్2లోని బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొని కంటి సమస్యలను నివారించుకోవాలని, అదేవిధంగా కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసర మైన వారికి కళ్ళజోళ్ళు, మందులను పంపిణీ చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి కమిషనర్ రామ కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర



కాలనీవాసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలో సోమవారం ప్రగతి యాత్రలో భాగంగా బీహెచ్‌ఈఎల్ విస్టా కాలనీలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు భూగర్భ డ్రైనేజీ, కమిటీ హాల్, సీసీ రోడ్లు, పందులు, కుక్కల బెడద, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలో పరిష్కరించాలనిఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు నాగేశ్వర్‌రావు, సురేందర్‌నాయక్, మేనేజర్ రాజు, బీఆర్ఎస్ నాయకలు, కాలనీ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయం : జంపనప్రతాప్



చిన్నతోకట్టలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 20 ప్రభాతవార్త: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సోమవారం 1వ వార్డు చిన్నతో కట్టలోని శ్రీదేవి పోచమ్మ దేవాలయం 25వ వార్షికోత్సవ వేడుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషాచారిలు, ఆలయ అధ్యక్షుడు డి.ఎం.అశోక్, కార్యదర్శి యాదవరావ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్పీ ఎస్సీ పేపర్ లీకేజ్‌కు నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యక్రమం విజయవంతం చేయండి

**వడ్డేపల్లి రాజేశ్వరరావు**



బిజెపి శ్రేణులతో మాట్లాడుతున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త : టిఎస్పీ, ఎస్సీ పేపర్ లీక్‌కు నిరసనగా నేడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించవలసిన దీక్ష కార్యక్రమం నియోజకవర్గాల వారిగా నిర్వహించవలసిందిగా రాష్ట్ర పార్టీ సూచించిందని అధిష్టానం సూచనల మేరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద సమిష్టిగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించాలని బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ దీక్షలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నానని స్పష్టం చేశారు.

## ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: దశాబ్దాలుగా కొనసాగిస్తూ వచ్చిన ఆహారపు అలవాట్లను వదిలేసి మధుమేహ వ్యాధిగ్రస్తులుగా మారిన వారిలో ప్రాంతీయ వ్యత్యాసాలకు అనుగుణంగా జీవనశైలి, ఆహారాపు అలవాట్లలో మార్పును ప్రోత్సహించడమే ట్రాన్స్ కల్చరల్ డయాబెటిస్ న్యూట్రిషన్ ఆల్గోరిథం (టిడిఎన్‌ఏ)లక్ష్యమని ఒబేసిటీ క్లినికల్ ప్రోగ్రాం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఒసామా హమ్దీ అన్నారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 77మిలియన్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని దీన్ని విజృంభన కారణంగా ఊబకాయం, జీవనశైలి పెరుగుతున్న ప్రాభల్యం ఆజ్యం పోస్తూ మధుమేహం నిర్వాహణకు జీవనశైలి నిర్వాహణను ఒకఅవసరంగా చేస్తున్నాయన్నారు. టిడిఎన్‌ఏ అనేది టైప్2 డయాబెటిస్ టి2డి ప్రీడయాబెటిస్ ఉన్న రోగులకు వివిధ సంస్కృతులు, భౌలిక ప్రదేశాల్లో పోషకాహార చికిత్సను అందించడానికి ఒకసాధనంగా ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి లీకేజిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి: బిజెపి



రిలే నిరాహార దీక్షలో నేతలు

అల్వాల్, మార్చి 20 ప్రభాతవార్త: టిఎస్‌పిఎస్‌సి లీకేజిపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం గోల్నాక అల్వాల్ జెఎసి దీక్షా శిబిరం వద్ద పట్టణ పార్టీ ఆధ్వర్యంలలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. పరీక్ష పేపర్ల లీకేజి వ్యవహారంలో టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డిని అరెస్టు చేయడంతో పాటుగా ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లక్షలాది మంది భవిష్యత్తుతో ముడి ఉన్న అంశాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకుంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిఎస్‌పిఎస్‌సిలో కీలకంగా వ్యవహరించిన ఒక్కరిపై కూడా చర్యలు లేక పోవడం సిగ్గు చేటని విమర్శించారు. బాధిత నిరుద్యోగులకు లక్ష రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ సదానంద్ గౌడ్ కార్పొరేటర్లు శ్రావణ్ సునిత యాదవ్ నేతలు దండుగుల వెంకటేష్ కార్తీక్ గౌడ్ లక్ష్మణ్ క్రిష్ణారెడ్డి రవి యాదవ్ శ్రీధర్ గౌడ్ మల్లిఖార్జున్ గౌడ్ రవి రామ్‌సింగ్ ప్రసన్న కరుణ సుజాత పద్మిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని అంతర్గత రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం నియోజకవర్గం పరిధి లోని పద్మారావు నగర్‌లోగల వెంకటాపురంలో రూ. 38 లక్షల వ్యాయంతో ఒకరోడ్డు, రూ. 42లక్షలతో మరో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో పాటు స్థానిక పార్కులో రూ. 5.5లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఎంతో అత్భుతమైన పార్కును నిర్మించితమకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానిక ప్రజలు మంత్రి తలసానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్క్‌లో ఉన్న అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మించాలని కోరగా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, డీఎంసీ ముకుం దారెడ్డి, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, జీహెచ్‌ఎంసీ ఈఈ సుదర్శన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సింహం గుర్తు ప్యానల్ అభ్యర్థులను గెలిపించండి

**చింతల శ్రీనివాస్ ముదిరాజ్**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చింతల శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులు

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: ఈనెల 26న జరిగే అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీ చేస్తున్న తమ ప్యానల్‌నే గెలిపించాలని చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఫ్యానల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు జైశ్వాల్ గార్డెన్‌లోని సామాజిక భవనంలో ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ అంబర్‌పేట్ దేవస్థాన సేవాసమితి పరిధిలో ని హనుమాన్ దేవాలయం, బొడ్రాయి, పోచమ్మ దేవాలయాలను పున:నిర్మాణానికి పాటుపడుతామన్నారు. కావున తమ ప్యానల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా పోటీ చేస్తున్న మన్మోహన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న కెంచె శ్రీనివాస్, కార్యదర్శి ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.సంజీవచారి, కోశాధికారి అభ్యర్థి కూన అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, మార్చి 20, ప్రభాతవార్త: రంజాన్ పండు గకు పటిష్ట మైన ఏర్పాట్లు చేస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. సోమవారం ముషీరాబాద్ చౌరస్తాలోని మహ్మద్ ఫంక్షన్ హాల్ నందు వివిధ శాఖల అధికారులు, మజీద్ ఇమామ్‌లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసుకునే ప్రార్ధనలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మజీదులవద్ద తాగునీటి ఏర్పాట్లు, రోడ్ల మరమ్మత్తులు, విద్యుత్ సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మజీద్‌ల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేసి, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ తిప్పర్తి యాదయ్య, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## ప్రజలందరూ విధిగా చెత్తను ఆటోలలోనే వేయాలి : ప్రకాశ్‌గౌడ్

**బండ్లగూడ జాగీర్‌లో 20కొత్త ఆటోలు ప్రారంభం**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో 20చెత్త సేకరణ ఆటోలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

నార్సింగి, మార్చి 20 ప్రభాతవార్త : ప్రజలందరూ విధిగా తమ ఇళ్లల్లో వెలువడే చెత్తను ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఇళ్ల నుంచి చెత్త సేకరించే 20.కొత్త ఆటోలోను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేటర్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బండ్లగూడ కార్పోరేషన్‌లో 55.ఆటోలు నడుస్తున్నా పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 20.కొత్త ఆటోలను చెత్త సేకరణ కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. పరిసరాల పరిశుభ్రతలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ జిల్లాలోనే నెంబర్ వన్‌గా ఉండాలన్న సంకల్పంతోనే చెత్త సేకరణపై ఇంత ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజలు సైతం తమ ఇళ్లల్లోని చెత్తను రోడ్లపై వేయకుండా ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. ఎక్కడైనా రోడ్లపై రోజుల తరబడి చెత్త నిలువ ఉంటే వెంటనే స్థానిక కార్పోరేటర్‌కు గాని, మున్సిపల్ కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు, పాలకులు, అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి పరిశుభ్రతలో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, అస్లాం, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, నాగరాజు, తలారి పాండు, టింకురెడ్డి, మలాకి రత్నం, రజాక్, శ్రీశైలం, సుమన్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం



తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.యాదయ్యను సన్మానిస్తున్న దృశ్యం

చార్మినార్, మార్చి 20 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నదని తెలంగాణ మాలల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గద్దం సత్యనారాయణ అన్నారు. తెలంగాణ మాలల ప్రజా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.యాదయ్యను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కోసం నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. వాల్మీకి సమాజం నాయకుడు బి.నరేష్ కుమార్, వాల్మీకి కార్యదర్శి రాజేందర్, మురళీ, జి.వి.ఎస్ రామ్‌ప్రసాద్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మార్చి20 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వం పాఠశాలల్లో పేద విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారిస్తోందని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని శ్రీరామ్‌నగర్ బస్తీలో ప్రభుత్వం అరుంధతినగర్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహ్ పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER and OFFLINE TENDER NOTICE**

The e-tender and offline tender is invited for **Sale of Sub-standard Seed 77.50 qtls of various crop "As IS Where IS Basis"** as given in our web-site and tender form. The Bid may be downloaded from NSC E-Procurement portal **https://indiaseeds.eproc.in** or from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **28.03.2023 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

No. QC 1(3)/SUB-STD/NSC: HYD/2022-23/ DATED 20/03/2023 (A BRITTO) REGIONAL MANAGER






















## బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి: సంద్ర సునీల్‌కుమార్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం, చిత్రంలో సంద్ర సునీల్‌కుమార్

కూకట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త : బస్తీ సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులా పాటుపడుతానని చెరబండరాజునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంద్ర సునీల్‌కుమార్ అన్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ బస్తీలో మౌలిక సదుపాయల్ని అధికారులు కల్పించాలని కోరారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్య వంటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సమీక్షా సమావేశంలో సూచనలు చేస్తున్న మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశపు మందిరంలో సోమవారం ఆమె అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్లు, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులతో హెచ్ఎండిఎ, ఎస్ఎన్‌డిపి, విద్యుత్, వాటర్ వర్క్స్ పనులపై చర్చించారు. ఈ మేరకు పెండింగ్ పనులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం లోపు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రాధాన్యతాపరమైన పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంకా మంత్రి పలు అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో బాలాపూర్ తహసీల్దార్ జనార్ధన్‌రావు, కమీషనర్లు చిట్టి నాగేశ్వర్‌రావు, కృష్ణమోహన్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, రెండు కార్పొరేషన్లకు చెందిన పలువురు కార్పొరేటర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అల్మాస్‌గూడ తిరుమలనగర్‌లో కంటి వెలుగు కార్యక్రమం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత తదితరులు

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ అల్మాస్‌గూడ తిరుమలనగర్‌లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్ రామిడి కవితా రాంరెడ్డితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సిహెచ్ఓ నర్సింగ్‌రావు, మెప్మా ఆర్‌పి రామిడి సరిత, స్థానిక కాలనీల ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం : శ్రవణ్‌రెడ్డి



ఆర్ఓ ప్లాంటును ప్రారంభిస్తున్న లచ్చిరెడ్డి, శ్రవణ్‌రెడ్డి

వనస్థలిపురం, మార్చి 20 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సామాజిక కార్యకర్త విజమూరి శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటును కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆయనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తన జన్మదినం సందర్భంగా రూ. 1.5 లక్షల వ్యయంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు రాము, ముద్దగౌని సుమన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు లీలారాణి, రాధాకృష్ణ, నాయకులు బొమ్మ రఘురాంనేత, జగన్‌మోహన్, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, పద్మారావు, హన్మంతరావు, శ్రీధర్‌రావు, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి కెటిఆర్ వెంటనే రాజీనామా చేయాలి: కార్పొరేటర్ జంగం శ్వేత



నిరసన దీక్షలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జంగం శ్వేత

సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: టిఎస్‌పిఎస్‌సి పరీక్షల లీకులకు బాధ్యత వహిస్తూ మంత్రి కెటిఆర్ వెంటనే తన పదవికి రాజీనామ చేయాలని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్షలను నిర్వహించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో సైదాబాద్ మండల రెవిన్యూ కార్యాలయంవద్ద బిజెపి నిర్వహించిన నిరసన దీక్షలో శ్వేత మాట్లాడుతూ లక్షలాదిమంది యువత జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందన్నారు. కనీసం ఉద్యోగపరీక్షలను పటిష్టంగా నిర్వహించలేదని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు. పేపర్ లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఆత్మహత్యకు పాల్పడ్డ నవీన్ కుటుంబానిన్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్‌తో పాటు లక్ష్మి, రూప్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బచ్‌పన్ స్కూల్ స్నాతకోత్సవ వేడుకలు



స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొన్న రూపారెడ్డి, చిన్నారులు

వనస్థలిపురం, మార్చి 20 ప్రభాతవార్త : వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ స్కూల్‌లో స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బచ్‌పన్‌స్కూల్స్ రీజినల్ డైరెక్టర్స్ కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి : ఎన్‌విఎస్ఎస్

కుషాయిగూడ, మార్చి 20 ప్రభాతవార్త : పేపర్ లీకేజీకి బాధ్యత వహించి మంత్రి కేటీఆర్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశానుసారం కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్లో భారీ ఎత్తున ఆందోళన ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి చదువుకున్న నిరుద్యోగుల జీవితాలలో నిప్పులు పోసేవిధంగా పేపర్ లీకేజీ కారణమైన బిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఉసురు తగలకుండా పోదన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధికారప్రతినిధి మునుగంటి రాంప్రదీప్, హబ్సిగూడ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతపుర్ కార్పొరేటర్ శ్రీవాని వెంకట్‌రావు, నాయకులు కేశవరం ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ అనితాపద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి : అంజనీకుమారి

హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని సిఎస్సీ కోర్టు సూపరింటెండెంట్ పివిపి అంజనీకుమారి పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తిరుపతి యువ తేజం ట్రస్ట్ కలాం విజన్ ఆధ్వర్యంలో నగరంలోని శారద ఆర్ట్ థియేటర్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు అప్రమత్తంగా, మనోధైర్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విశిష్ట సేవలను అందిస్తున్న మహిళలకు జ్ఞాపికలతోపాటు ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. అదే విధంగా డాక్టర్ రాధకుసుమ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్యాగ్‌లైన్ కింగ్ డాక్టర్ జలజవెరోనికా, సంస్థ వ్యవస్థాపకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత ఇంజనీర్ గిరికి ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ప్రేరణ సంస్థ అధ్యక్షుడు ఇంజనీర్ గిరిని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ గిరిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఇంజనీర్ గిరి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని, మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, డా.బి.వి.చారి, ముత్యంరెడ్డి, కనకయ్య, శివ, కొంగల శ్రీధర్, లింగానాయక్, రవి, నరేందర్, గడ్డం వెంకట్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఠానునాయక్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలి

మన్సూరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: నిజాం రజాకర్ల దోపిడికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ చేతపట్టి నేలకొరిగిన లంబాడీ గిరిజన వీరుడు కామ్రేడ్ ఠానునాయక్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మం నాయక్ డిమాండ్ చేశారు. కామ్రేడ్ ఠానునాయక్ వర్ధంతిని పురస్కరించుకుని ఎల్‌బినగర్ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోపినాయక్, బాలునాయక్, శేఖర్ నాయక్, పాండునాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలి: బిఎస్‌పి

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: పోటీ పరీక్షల పేపర్ల లీకేజీల కారణంగా తీవ్రంగా నష్టపోయిన నిరుద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన పలువురు నాయకులతో కలిసి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాని కోరుతూ బాలాపూర్ ఎమ్మార్వో జనార్ధన్‌రావుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సికి కొత్త కమిటీని వేసి ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుమతి, లక్ష్మీదాస్, మైలారం లలిత, బాలరాజ్, సరిత, రేవతి, కృతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు బిజెపి కార్పొరేటర్ల సాయం

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన బిజెపి కార్పొరేటర్లు పేద విద్యార్థిని చదువుకు అండగా నిలిచారు. నాదర్‌గుల్ అశోక్‌రెడ్డి కాలనీకి చెందిన అంజలి బడంగ్‌పేట్‌లోని న్యూ మాస్టర్‌మైండ్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నది. అయితే ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో ఫీజు చెల్లించలేని స్థితిలో విద్యార్థి కుటుంబం ఉందన్న విషయం దృష్టికి రావడంతో స్పందించిన 9, 21 డివిజన్ల కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, బంగారు అనితారాణి ప్రభాకర్‌లు కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి ఫీజు తగ్గించారు. అంతే కాకుండా అశోక్‌రెడ్డి కాలనీవాసులు విరాళంగా ఇచ్చిన డబ్బులకు కొంత మొత్తాన్ని కలిపి విద్యార్థిని కాలేజీ ఫీజు చెల్లించి మిగతా డబ్బును విద్యార్థి ఖాతాలో జమ చేయించారు.

## పెద్దచెరువును పూడ్చుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి: మత్స్యకారుల సంఘం

హయత్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామంలోని పెద్దచెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమంగా బండరాళ్లు, మట్టిని పోసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో బండరాళ్లు, మట్టిని వేసిన ప్రాంతాన్ని స్థానిక మత్స్య సొసైటీ అధ్యక్షుడు జోర్క శ్రీరాములతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 86ఎకరాల పెద్దచెరువును ఆక్రమించే క్రమంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు మట్టి, బండరాళ్లతో పూడ్చుతున్నారని ఆరోపించారు. ఎల్.టిఎల్ హద్దురాళ్లను తొలగించి మట్టిని పోస్తున్నారని తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బొమ్మలగుడి, కుంట్లూర్ పరిధి పాపయ్యగూడెం మీదుగా పెద్దచెరువులోకి వరదనీరు వచ్చే కాలువలను ధ్వంసం చేస్తున్నారని వివరించారు. ఎల్.బి.నగర్ సిరీస్ కంపెనీ నుంచి తీసుకువస్తున్న మట్టితో చెరువును పూడుస్తున్నారని దీని కారణంగా చెరువునీరు కలుషితమై మత్స్య సంపద చనిపోయే ప్రమాదం ఉందని దీనిద్వారా చెరువుపై ఆధారపడే 150 మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. చెరువును పూడుస్తుంటే మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలతో కలిపి ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పొన్నాల శంకర్, జోర్కనగేష్, జోర్క లక్ష్మణ్, సాదు పరమేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ హెడ్ ఇంజ్యూరి అవేర్‌నెస్ డే సందర్భంగా ప్రత్యేక శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సిపి డి.ఎస్ చౌహాన్

నేరెడ్‌మెట్, మార్చి 20 ప్రభాతవార్త : ప్రపంచ హెడ్ ఇంజ్యూరి అవేర్‌నెస్ డే సందర్భంగా సోమవారం కామినేని అసుపత్రిలో రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక శిక్షణశిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ ప్రమాద సమయంలో తలకు తీవ్రమైన గాయాలైనపుడు ఏ విధంగా వ్యవహరించాలి, అత్యవసర పరిస్థితుల్లో పల్మనరీ రిసపిటేషన్ నిర్వహించడానికి సిబ్బందికి తగు శిక్షణ ఎంతో అవసరమన్నారు. తలకు అయ్యే గాయాలు, వాటిలో రకాలు, కారణాలు, సంకేతాలు, లక్షణాలు, తగిన స్పందన చికిత్స వంటి అంశాలను తెలియజేసారు. అకస్మాత్తుగా గుండె నొప్పితో బాధపడేవారికి ఛాతీ కుదింపులు, రెస్క్యూ శ్వాసతో సహా సీపిఆర్ ఏ విధంగా అందించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసిపి సాయిశ్రీ, ఎల్బీనగర్ డీసిపి (ట్రాఫిక్) శ్రీనివాస్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు లక్ష పరిహారం చెల్లించాలి : సామ రంగారెడ్డి



నిరసన దీక్షలో పాల్గొన్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 20 ప్రభాతవార్త : పరీక్ష పత్రాలను లీకేజీ చేసి అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు చైతన్యపురి డివిజన్ శివాజీ చౌరస్తా వద్ద సోమవారం సామ రంగారెడ్డిఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల చొప్పున పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా పత్రాల లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. పేపర్ లీకేజీ చేసి రెండున్నర లక్షల మంది నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చెలగాటం ఆడుతుందన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యుడైన కెటీఆర్‌ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, పవన్‌కుమార్, నరసింహగుప్తా, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు నందికొండ గీతారెడ్డి, దాసరి జయప్రకాష్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న కెసిఆర్ కుటుంబం : రాధా



కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న కార్పొరేటర్ రాధా

ఎల్.బి.నగర్, మార్చి 20 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతూ పేపర్ లీకేజీలకు పాల్పడుతుందని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆరోపించారు. డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు మద్దతుగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ ఘటనపై డివిజన్ పార్టీ కార్యాలయం మెయిన్ రోడ్డుపై ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరో ఉద్యమం చేపడుతామన్నారు. ఉద్యోగం వస్తుందని భరోసాతో ఎంతో కష్టపడి చదివిన నిరుద్యోగులకు కేసీఆర్ కుటుంబం పేపర్ లీకేజీ చేసి తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్‌కుమార్, నాయకులు రాములుయాదవ్, సిద్ధూ, మహేందర్ పాల్గొన్నారు.

# 51 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా, లేదా నేనే దీక్షకు దిగుతా...!



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 20 ప్రభాతవార్త: ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 58వ రోజు యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాలలో గత ప్రభుత్వాల పాలనలో సర్వేనంబర్ 268లో మైనింగ్‌లో భూములు కోల్పోయిన రైతులను కలిసి, వారి దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కోర్టు ఆదేశాల మేరకు 50మంది రైతులకు 7.40లక్షల రూపాయల విలువ చేసిన చెక్కులను పరిహారం రూపంలో అందించేలా చూస్తామన్నారు. 159 మంది రైతులకు వారు కోల్పోయిన భూములకనుగుణంగా వారికి సరైన రీతిలో తగిన పరిహారం అందేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 51రోజుల్లో పరిహారం ఇప్పించని పక్షంలో తానే దీక్షకు దిగుతానని, ప్రభుత్వం రైతులకు న్యాయం చేసేవరకు వారితో దీక్ష కొనసాగిస్తానన్నారు. అనంతరం రైతులతో కలిసి భోజనం చేస్తూ నాకు అన్నం పెట్టిన మీకు అన్యాయం చేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ గౌడ్, నాయకులు చక్రవర్తిగౌడ్, సర్పంచ్ వనజశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అనితామహేందర్‌గౌడ్, బంగారి మైసయ్య, దానేష్, బంగారి ఎల్లమ్మ, కిష్టయ్య, నరసింగరావు, బస్వయ్య, జంగయ్య, దయాకర్‌రెడ్డి, లింగారెడ్డి, కృష్ణ, భస్వమ్మ, ఐలయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేత : ఎమ్మెల్యే బేతి



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పథకం పేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హబ్సిగూడ వెంకట్‌రెడ్డినగర్, గాంధీ గిరిజనబస్తీకి చెందిన లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారికి వెంటనే మంజూరు చేస్తున్నారని తెలిపారు. లబ్దిదారులు కిషన్‌కు రూ.60వేలు, వెంకటేశ్వర్లుకు రూ.44వేలు చెక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, డా.బి.వి.చారి, ముత్యంరెడ్డి, కనకయ్య, శివ, కొంగల శ్రీధర్, లింగానాయక్, రవి, నరేందర్, గడ్డం వెంకటసాయి, పుట్ల కృష్ణ, యాదమ్మ, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రంలో జిల్లా వైద్యాధికారి పరిశీలన



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డా. పుట్ల శ్రీనివాస్

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : రామంతాపూర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సందర్శించారు. రామంతాపూర్ వార్డు కార్యాలయంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు కేంద్రంలో ట్యాబ్‌ల పనితీరు, కార్యచరణ, రికార్డులను పరిశీలించి కంటి వెలుగుపై ప్రజలను మరింత చైతన్యపరచాలని సూచించారు. వైద్యాధికారి తనిఖీ చేసే సమయానికి మొత్తం 69 మంది పరీక్షలు, 16 మందికి కంటి అద్దాలు పంపిణీ, మరో 5గురికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు రాసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.సౌందర్యలత, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : సురేందర్‌రెడ్డి



నిరసన దీక్ష నిర్వహిస్తున్న సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, అరుణ తదితరులు

హైదరాబాద్,మార్చి 20 ప్రభాతవార్త: పేపర్‌లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్షలో నిర్వహించడంలో విఫలమవడంతో సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి, అరుణల అధ్వర్యంలో దిల్‌సుక్‌నగర్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగ యువత నోట్లో మట్టికొట్టి ఇంటికి 5 ఉద్యోగాలు ఇచ్చుకున్న కెసిఆర్ ఇప్పుడు బిఆర్ఎస్ నేతల పుత్ర రత్నాలకు, బంధువులకు కొలువులు ఇప్పించే కుట్ర చేసారని అన్నారు. సిఎం కెసిఆర్ కుమారుడు మంత్రి కెటిఆర్‌ను తక్షణమే కేబినేట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేష్, లింగాల హరిగౌడ్, జక్క మోహన్‌రెడ్డి, కొంగర ప్రవీణ్, గౌర విజయ్‌కాంత్, వేమూరి రామకోటేశ్వర్‌రావు, చందు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన దేవాలయ భూమి తిరిగి స్వాధీనం

సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: సర్వే నెం.154లో అన్యాక్రాంతమైన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానానికి చెందిన 0.15 గుంటల భూమిని న్యాయస్థానం తీర్పు మేరకు సోమవారం అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి విలువ దాదాపు రూ.20 కోట్లు ఉంటుంది. స్వాధీనం చేసుకున్న భూమిలో ఇది దేవాదాయ శాఖ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూరజ్, డిసిపి సాయి శ్రీ, ఎసిపి శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జానకి రెడ్డి, దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు జంగారెడ్డి, మల్లేష్‌గౌడ్, అఖిల సాగర్, నర్రె శ్రీనివాస్, మొరిశెట్టి శ్రీనివాస్, యాదిరెడ్డి, అనిత, రాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాలను విజయవంతం చేయాలి : లింగాల హరిగౌడ్



స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న లింగాల హరిగౌడ్

సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:శ్రీరామనవమి, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని సైదాబాద్ డివిజన్ ఎపిఎయు కాలనీలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్ మాట్లాడుతూ హిందూ శక్తిని చాటిచెప్పేలా శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం బైక్‌ర్యాలీ స్టిక్కర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి రాజేష్, జిట్ట సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేష్‌రాజు, రాజేందర్‌రెడ్డి, నవీన్‌పటాలే తదితరులు పాల్గొన్నారు.

## దశలవారిగా సమస్యలను పరిష్కరించి సమస్యలు లేకుండా చూస్తాం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ స్వప్న తదితరులు

హయత్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: దశలవారిగా సమస్యలను పరిష్కరించి కాలనీవాసులకు సమస్యలు లేకుండా చూస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు సన్‌రేస్ కాలనీలో 7 లక్షలతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను వారు సోమవారం కమిషనర్ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ జోర్క గీత శ్రీరాములుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలతీవ్రతను బట్టి నిధులను కేటాయించి అభివృద్ధి పనులను పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ హాజరత్‌బేగం, నాయకులు ఒరుగంటి కొండల్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్, జోర్కరవి, పృద్వి, కిన్నెర సురేష్ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి : బండారి



స్వామివారి వార్షికోత్సవంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి తదితరులు

కుషాయిగూడ, మార్చి 20 ప్రభాతవార్త : పురాతన ప్రసిద్ధి గాంచిన ఆలయాల కు పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గల పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి 58వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠ ఆస్థాన విద్వాంసులు, ప్రముఖ వెండి ఉపాసకులు, ప్రముఖ జ్యోతి శాస్త్రజ్ఞులు శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి దంపతులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైరి భాస్కర్ గౌడ్, భైరి నవీన్‌గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి : మంత్రి ఈశ్వర్



అంధ విద్యార్థులకు లాప్‌టాప్, సెల్‌ఫోన్లు అందజేస్తున్న మంత్రి ఈశ్వర్ తదితరులు

హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో జరిగిన క్వాల్‌కామ్, నిర్మాణ్ సంస్థలో ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సహాయ వాహనాలు, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు కోటి 20 లక్షల రూపాయలతో సహాయ వాహనాలు సమకూర్చడం అభినందనీయమన్నారు. అనంతరం వికలాంగులు సహకార సంస్థ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 76 స్మార్ట్ ఫోన్లు, 56 బ్యాటరీ వాహనాలను దివ్యాంగులకు అందజేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల స్పెషల్ సెక్రటరీ భారతీ హోలికేరి, ఎం.డి. శైలజలు మాట్లాడుతూ దివ్యాంగులకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నామన్నారు. హాస్టల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్మార్ట్ ఫోన్లు అందజేస్తామన్నారు. అనంతరం హెల్ప్‌లైన్, పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ జిఎం ప్రభంజన్‌రావు, ఎడి రాజేందర్, రాజగోపాల్, వికలాంగుల సంఘం నాయకులు క్వాల్ కామ్ సిఇఒ నితిన్‌శర్మ, నిర్మాణ్ సంస్థ సిఇఒ మయూర్ తదితరులు పాల్గొన్నారు.